# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024    పేజీలు: 7


## ఐఎన్‌టిసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షునిగా ఎస్కే బడే సాబ్



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షునిగా ఎస్.కె బడేసాబ్ మూడోసారి ఎన్నికయ్యారు. సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం పంచాయతీ కాచిగూడ కు చెందిన బడే సాబ్ కు ఐ ఎన్ టి సి ఎన్నిక పత్రాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందించారు. ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి, ఐ ఎన్ టి సి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, రాష్ట్ర చైర్మన్ ప్రకాష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగన్న గౌడ్, కార్యదర్శి చంద్రశేఖర్ ,టి పి సి సి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత, బోయ రామచంద్రం లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైసర్, లోడె రగు, గడ్డం శంకరయ్య, జానీ, మంచాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై ఫోటో ప్రదర్శన



**ఫోటో ప్రదర్శనను సందర్శించిన లోక సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి**

నల్లగొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): ఓటు హక్కుపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సందర్శించిన లోక సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి, ఓటు హక్కు పై కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను నల్గొండ పార్లమెంటు సాధారణ ఎన్నికల పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశీ శనివారం ఉదయం సందర్శించారు. ఎన్నికల ప్రస్తానంతో పాటు, ఓటరు గైడ్ పై సిబిసి ఏర్పాటు



చేసిన ఫోటో ప్రదర్శనను ఆయన ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లలో చైతన్యం కోసం ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ లు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్క ఓటరు తమ హక్కును ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్వీప్ కార్యక్రమం కింద మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, స్వీప్ నోడల్ అధికారి ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సమాచార, ప్రచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, సీబీసీ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటి అధికారి కోటేశ్వర రావు, ఐకేపీ డీపీఎం అరుణ్ కుమార్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్, లైబ్రేరియన్ రాజారాం, భోదన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం

# సి విజిల్

**సి.విజిల్ ఆప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పిర్యాదులు - జిల్లా ఎస్పీ చందనా దీప్తి**




నల్లగొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంబంధించిన పిర్యాదులు వెంటనే సి-విజిల్ యాప్ లో ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పి చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినచో ప్రజలు సి-విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బాధ్యతాయుత పౌరుని చేతిలో బ్రహ్మాసం సి-విజిల్ యాప్ అని, ఇందులో ఓటర్లను బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం, నగదు, వస్తువులు, మద్యం ద్రవ్యాలు పంపిణీ చేయడం, ప్రజల ఆస్తులను అనుమతి లేకుండా ప్రచారాలకు వినియోగించడం, కుల మత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఓటర్లను రవాణా, అసత్య వార్తల ప్రసారం, చెల్లింపు వార్తలు ప్రచురణ, మారణాయుధాలు కలిగి ఉండడం, ఇతర ఎన్నికలకు సంబందించిన ఫిర్యాదులను చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదులకు సంబంధించిన ఫోటోలు, వీడియో లను వెంటనే సి-విజిల్ లో అప్లోడ్ చేయడంతో నిర్ణీత కాల వ్యవధిలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం ఆ ప్రాంతానికి చేరుకుని విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# నూతన కోర్టు భవనం ప్రారంభం

**మౌలిక సదుపాయాల కల్పనతో న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు మంచి అవకాశం కలుగుతుంది**

**రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే**

2




## ప్రశాంత వాతావరణంలో, పూర్తి అప్రమత్తతతో

# ఎన్నికల విధులను నిర్వహించాలి

**ఐఏఎస్ కేంద్ర ఎన్నికల సంఘం అబ్జార్వర్**



భువనగిరి ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): స్వీప్ కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున ఓటరు చైతన్యం కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్ (ఐ ఏ ఎస్) సహాయ రిటర్నింగ్ అధికారులకు, నోడల్ అధికారులకు సూచించారు. శనివారం నాడు ఆయన ఎన్నికల వ్యయ పరిశీలకులు కుమార్ రాకేష్ రంజన్ఐ ఆర్ఎస్ సాయన్ దేబర్మ (ఐ ఆర్ ఎస్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమిషనర్

..మిగతా 2లో



# కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుంది

**నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది**

**లక్ష మెజార్టీ మాట దేవుడు ఎరుగు.. లక్ష ఓట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు**

**ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**

హుజూర్ నగర్ ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండాలని బి ఆర్ ఎస్ నాయకులను నాయకులను పోలీసులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని ఉద్యమ పార్టీకి కేసులు కొత్త కాదనీ అన్నారు,కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టింది లక్ష మెజార్టీ మాట దేవుడు ఎరుగు లక్ష ఓట్లు కూడా వచ్చే పరిస్థితి లేదనీ ఎద్దేవా చేశారు. అది తెలిసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పోలీసులను వాడుకుంటూ బి ఆర్ ఎస్ నాయకుల్ని తీవ్రస్థాయిలో ఇబ్బందికి గురి చేస్తున్నారనీ అన్నారు.ఎటువంటి కారణాలు లేకుండా కేవలం బిఆర్ఎస్ నాయకులపైనే కేసులు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే వాళ్ల గ్రాఫ్ పడిపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారు.ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టింది.రైతుల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటుంది బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదు ఉద్యమ కాలంలోనే ఉవ్వెత్తున ఎగసిపడుతున్న సమయంలో కూడా అక్రమ కేసులు పెట్టిన వాటి వేటిని లెక్కచేయకుండా ఎదిరించి నిలిచిన ఘనత బిఆర్ఎస్ శ్రేణులది.పోలీసులు వారి పరిధి దాటి అధికార పార్టీ కోసం పని చేస్తున్నారని ఇలానే వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలుకు అన్నిటికీ సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్న సమయంలో అన్ని పర్మిషన్లు ఉన్నా కానీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటేనే ఏదైనా నడిపించుకోవచ్చంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.. ఇది అంతా కూడా పోలీస్ కనుసైగల్లో నడవటం చాలా దారుణమని అన్నారు.

అక్రమ ఇసుక మట్టి వ్యవహారాల వెనక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉండి ఉంటారేమో అని అనుమానం వ్యక్తం చేశారు..ఒకవేళ అతను లేకపోతే ఖచ్చితంగా ఆ అక్రమ రవాణాలు మొత్తాన్ని నిలిపివేసి వాళ్ళపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.అన్ని వ్యాపార రంగాల వ్యక్తులని అధికార పార్టీ నేతలే కొంతమంది బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు..

ఈ కార్యక్రమంలో ఒంటెద్దు నరసింహారెడ్డి జడ్పిటిసిలు సైది రెడ్డి,జగన్, తెలంగాణ మల్లేష్ ఉద్యమ నాయకుడు నగేష్ రాథోడ్,బెల్లం కొండ అమర్,చింతల పాలెం ఎంపీపీ వెంకట్ రెడ్డి,ఇరుగు పిచ్చయ్య,మధిర సత్య నారాయణ రెడ్డి, కె ఎల్ న్ రెడ్డి,వేమూనూరి రంగా చారి, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో, పూర్తి అప్రమత్తతతో

# ఎన్నికల విధులను నిర్వహించాలి



మొదటి పేజీ తరువాయి...

రాజేష్ చంద్ర,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ ఆలేరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.గంగాధర్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అమరేందర్, ఇబ్రహీం పట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.అనంత రెడ్డి, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్.లత, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి. సుబ్రహ్మణ్యం.జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి. కొమరయ్య,నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్,వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమైనారు.

ఈ సందర్బంగా వారు పలు సూచనలు చేశారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని అన్నారు. గ్రామ అర్బన్ స్థాయిలలో స్వీప్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి ఓటింగ్ శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఓకే లొకేషన్ లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట మెడికల్ టీమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విధులు నిర్వహించాలని, వెబ్ క్యాస్టింగ్ పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్స్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునేలా, హెూమ్ ఓటింగ్ కార్యక్రమంలో ఓటింగ్ గోప్యతను కాపాడాలని, సి – విజిల్ యాప్ ద్వారా నిబంధనల ఉల్లంఘనలపై ప్రజలు ఫిర్యాదులు చేసేలా, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో స్వీప్ ప్రచార కార్యక్రమాలు విస్తృతం చేయాలని తెలియచేస్తూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందచేశారు.

జిల్లా కలెక్టర్ హనమంతు కే.జెండగే జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై చేపట్టిన చర్యలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో చేపట్టిన పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటర్ల సంఖ్య, స్వీప్ ప్రచార కార్యక్రమాలు, ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, దివ్యాంగులు, 85 వయస్సు పైబడిన వారికి హెూమ్ ఓటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లు, అత్యవసర విభాగాల సిబ్బందికి 12-%ణ% పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలను వివరించారు. ఇప్పటి వరకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 124 కేసులలో 3 కోట్ల 80 లక్షలకు గాను గ్రీవెన్స్ కమిటీ పరిశీలన ద్వారా 102 కేసులలో 3 కోట్ల 28 లక్షల నగదు తిరిగి ఇచ్చివేయడం జరిగిందని, సీజ్ చేసిన వాటిని వివరిస్తూ 3 కోట్ల 9 లక్షల నగదు, 4 లక్షల 29 వేల విలువ గల ఆభరణాలు, 83లక్షల 72 వేల విలువ గల బహుమతులు, 2 కోట్ల 71 లక్షల విలువ గల మద్యం, ఒక కోటి 72 లక్షల విలువ డ్రగ్స్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు, భువనగిరి అరోరా కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లపై, ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది వివరాలను, ఎన్నికల నిబంధనలను పాటించేలా ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు నిర్వహిస్తున్న పనులను వివరించారు.

డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేష్ చంద్ర ఎన్నికల ఏర్పాట్లలో చేపట్టిన బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న చర్యలను,కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తు,ఇవిఎం యంత్రాల సెక్యూరిటీ ప్లాన్ వివరించారు.

# నూతన కోర్టు భవనం ప్రారంభం

**మౌలిక సదుపాయాల కల్పనతో న్యాయ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేందుకు మంచి అవకాశం కలుగుతుంది**

**రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే**





నల్లగొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 100% కేసుల పరిష్కారం దిశగా న్యాయ వ్యవస్థ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన అధునాతన 5 కోర్టుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కోర్టులో నూతనంగా నిర్మించిన 5 కోర్టుల అదునాతన భవనంలో డిజిటలైజేషన్ తో పాటు, అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి లైబ్రరీ, రిక్రియేషన్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కోర్టుల డిజిటలైజషన్ లో నల్గొండ రెండవదని, పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్, మౌలిక సదుపాయాల కల్పనతో న్యాయ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేందుకు మంచి అవకాశం కలుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కోర్టులను డిజిటలైజేషన్ కు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. చాలామంది పౌరులకు న్యాయవ్యవస్థతో సంబంధం ఉంటుందని ఎప్పటికప్పుడు వచ్చే మార్పులకు అనుగుణంగా న్యాయవ్యవస్థ పనిచేసినట్లయితే చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయవచ్చని అన్నారు. అంతేకాక మౌలిక సదుపాయాలు, అన్ని రకాల సౌకర్యాల కల్పనతో పాటు, అడ్వకేట్లు న్యాయాధికారులకు ఎప్పటికప్పుడు సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని, సుప్రీంకోర్టు సైతం సామర్థ్యం పెంపుదలకు ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. న్యాయం కోసం కోర్టుకు వచ్చేవారికి అందుబాటులో ఉన్న చట్టాలు, సౌకర్యాలతో నాణ్యమైన న్యాయాన్ని ఇచ్చేందుకు న్యాయవ్యవస్థ కు ఇది మంచి అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. ఇకపై నల్గొండ జిల్లా కోర్టులో కేసులన్నింటిని డిజిటలైజేషన్ చేసే అవకాశం ఉందని అన్నారు. నల్గొండ బార్ అసోసియేషన్ మరియు బెంచ్ సమన్వయంతో న్యాయం కోసం వచ్చే ప్రజల కోసం సహకరించి సత్వర న్యాయం అందించాలని కోరారు. హైకోర్టు జడ్జి వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయ్ సేన్ రెడ్డి ,జిల్లా ప్రిన్సిపల్ ,సెషన్స్ జడ్జి నాగరాజు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి తదితరులు మాట్లాడారు.......అంతకు ముందు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి,నూతన కోర్టు ఆవరణలో మర్యాదపూర్వకంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, హైకోర్టు జడ్జిలను కలిసి బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, న్యాయ అధికారులు, అడ్వకేట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



# జామియా పాఠశాలలో బహుమతుల ప్రధానోత్సవం



భువనగిరి,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని స్థానిక జలీల్ పుర లో ఖదీం జామియా ఇస్లామియా అరేబియా పాఠశాలలో బహుమతులు మరియు ధృవపత్రాల పంపిణీ వార్షిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ అధ్యక్షులు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ,ఖదీం జామియా ఇస్లామియా అరేబియా పాఠశాల భువనగిరి పట్టణంలో తొలి,ధార్మిక,ఆధునిక విద్యా సంస్థ అని అన్నారు.ఇది 100 సంవత్సరాల క్రితం స్థాపించ బడింది,దినినిర్ హజ్రత్ షా జలీల్-ఉల్-హక్ ఖాద్రీ స్థాపించారని చదువుకున్న పిల్లలే ఈ దేశానికి ఉజ్వల భవిష్యత్తు అందించగలు గుతుతారని అన్నారు. పిల్లలు చదువుకుంటే దేశం కూడా పురోగమిస్తుంది. విద్య ద్వారానే సమాజ సంస్కరణ సాధ్యమని అన్నారు. మెరుగైన సమాజాభివృద్ధికి విద్యావం తులు కావడం ముఖ్యం. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కష్టపడి మరియు నిజమైన అంకితభావంతో చదువు కోవడం ద్వారా మీ భవిష్య త్తును ఉజ్వలంగా మార్చు కోండి.స్కూల్ లో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.స్కూల్ కమిటీ ఇక్కడ చదువుకునే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల,చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. మరియు పిల్లల విద్యా కార్య కలాపాలను సమీక్షిం చాలని వారు అన్నారు.అనంతరం వార్షిక పరీక్షల్లోఉత్తీర్ణత సాధించిన,విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ గౌరవ అధ్యక్షుడు ముస్తాక్ చౌదరి అత్తా ఉర్ రెహమాన్ ఉపాధ్యక్షులు షకీల్,ముస్తఫా ఖాద్రీ,ప్రధాన కార్యదర్శి, కాజిమ్ అహ్మద్ కోశాధికారి రహీము ద్దీన్,ఇక్బాల్ అహ్మద్, కమిటీ సలహాదారుడు అబ్దుల్ మతీన్,ఉస్మాన్ చౌదరి, షుజావుద్దీన్,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ

బస్టాండ్ సమీపంలో పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్టియు నాయకులు

ఆలేరు, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి): మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా 138వ మేడే దినోత్సవం కార్మికులు జరుపుకోవాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు బస్టాండు సమీపంలో 138వ మే డే పోస్టర్ను ఆవిష్కరించారు. మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న ఫాసిస్టు విధానాలు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్నాయని, దీనిని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మే 1న ప్రపంచ కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను పని గంటలు తగ్గింపును సాధించుకున్న పోరాట దినం ప్రపంచ కార్మిక దినోత్సవం అని మేడేను కార్మికులందరూ అరుణ పతాకాలను వాడవాడలో ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్సి జిల్లా నాయకులు పంజాల మురళి, నీల అర్జున్, ఇక్కిరి సిద్ధులు, ఇక్కిరి బీరయ్య, ఎలగందుల సిద్ధులు, ఆటో యూనియన్ నాయకులు ఆముదం సిద్ధులు, మడిపల్లి రమేష్, ఆంజనేయులు, బిక్షపతి, శ్రీను తదితరులు ఉన్నారు.



## రైతు రుణ మాఫీకి ఆగష్టు 15 దాకా గడువెందుకు

కొల్లు వెంకటేశ్వరరావు

కోదాడ టౌన్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాల్లో నిజాయితీ లేదని, ఏరు దాటాక తెడ్డును తగలేసే కుట్రలు దాగి ఉన్నాయని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి తన నోటితోనే డిసెంబర్ 9న చేస్తానన్న రైతు రుణ మాఫీ చేయకుండా, ఆ తరువాత వంద రోజుల గడువు లోగా చేస్తానని నమ్మబలికి ఆమాటనూ నిలబెట్టుకోలేదని గుర్తు చేసారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు వల్ల రైతు రుణ మాఫీ ఆగిందని, ఆగష్టు 15 లోగా రుణ మాఫీ చేస్తానంటున్న రేవంత్ రెడ్డి మే 13న ఎన్నికల పోలింగ్, జూన్ 4న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తుండగా ఆగష్టు 15 వరకు అంటే రెండు నెలలకు పైగా సుమారు డెభై రోజుల పాటు ఆగవల్సిన అవసరం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ముగిసిన తరువాత కూడా రైతు రుణ మాఫీకి రెండు నెలలకు పైగా తాత్సారం చేయటంలో పెద్ద కుట్ర దాగి ఉన్నదని చెప్పారు. ఈ రెండు నెలల వ్యవధిలో రైతు రుణ మాఫీ ఆశ చూపుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి, వాటిల్లో లబ్ది పొందేలా రాజకీయ ఎత్తుగడ వేస్తున్న రేవంత్ రెడ్డి నిజ స్వరూపాన్ని గ్రహించి రాష్ట్ర రైతాంగం పార్లమెంట్ ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు.



## ఆలేరులో సిపిఎం పార్టీ ఇంటింటి ప్రచారం

ఓటర్లకు సిపిఎం పార్టీ మేనిఫెస్టో అందజేస్తున్న నాయకులు

ఆలేరు, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటుకు సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు పట్టణంలోని జంగాల కాలనీ, ఆదర్శనగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఎండి జహంగీర్ ప్రజల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశాడని, జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఎంపీగా ఆయన పోటీ చేస్తున్నాడని ఆయనను తప్పక గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేయగా మంచి స్పందన వచ్చిందని ప్రజలు, కార్మికులు సిపిఎం పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థిని కాదని డబ్బులు వేసి గెలిపిస్తే పార్లమెంటులో మన సమస్యలు ప్రస్తావించారని, ఎంపీ పదవితో మొక్కలకోట్ల ఆ స్తిని వేలకోట్లకు పెంచుకోవడానికి ఉపయోగించుకుంటారని దానివల్ల మనకు కలిగే లాభం కన్నా నష్టం ఎక్కువ అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వాన్ని కాపాడుకోవాలంటే ఎం డి జహంగీర్ కు తప్పక ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, డివైఎఫ్ఐ నాయకులు విప్లవ్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.



## మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీకి షాక్

మున్సిపల్ ఛైర్మన్ భార్గవ్‌తో పాటు 13మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక

మిర్యాలగూడ, ఏప్రిల్ 27, ( ప్రజా జ్యోతి ) : పార్లమెంట్ ఎన్నికల వేళ మిర్యాలగూడ మున్సిపాలిటి లో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది.బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మిర్యాలగూడ మున్సిపాలిటి ఛైర్మన్ తిరునగర్ భార్గవ్ తో సహా 13 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు . వీరందరూ శనివారం ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీ లో చేరారు. పార్టీ లో చేరిన వారిలో కౌన్సిలర్లు తిరునగర్ నాగలక్ష్మి ,మల్గం రమేష్ , ఉదయ్ భాస్కర్ ,పత్తిపాటి సంధ్య నవాబ్ ,సలీం ,బంటు రమేష్ ,అమృతం దుర్గ సత్యం,బండ్ల దేవకమ్మ ,చీదేళ్ళ సత్యవేణి , సాధిక బేగం ,అయోద్య ,ఉబ్బపల్లి వెంకమ్మ, కర్ర ఇందిర లు చేరారు.వీరితో పాటు మాజీ మున్సిపాలిటీ ఛైర్మన్ మెరుగు రోషయ్య, మిర్యాలగూడ పిఏసిఎస్ ఛైర్మన్ బంటు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శం

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గిర్కటి నిరంజన్ గౌడ్

చౌటుప్పల్ ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ ఉద్యమం దేశానికి ఆదర్శమని బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. బిఆరెస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిఆరెస్ కార్యాలయంలో గిర్కటి నిరంజన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ జండాను ఎగరావేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరిందని పేర్కొన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి, కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసిందన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైంది. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ నిలిచిపోయిన తెలిపారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో ఛైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,గుండెబోయిన వెంకటేష్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి, ఎండి ఖలీల్,పాక రాము,శ్రీకాంత్ యాదవ్, నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



# మూడోసారి మోడీ ప్రధాని.. బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖరారు

**పులిగిల్ల శ్రీనివాస చారి**



చౌటుప్పల్ ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి ) పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 400 పైచిలుకు సీట్లు ఖాయమని బీజేపీ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాస్ చారి అన్నారు. శనివారం దేవలమ్మ నాగారం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పులిగిల్ల శ్రీనివాస్ చారి మాట్లాడుతూ బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖరారు అయిందన్నారు. తెలసింది మెజార్టీయే అని పేర్కొన్నారు. తెలంగాణలో 17సీట్లు బీజేపీ గెలవబోతుందన్నారు. 400కు పైగా ఎంపీ స్థానాలను గెలిచి ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం అయిపోయిందన్నారు. బహుజనులంతా అంతా ఏకమై బీసీ సామాజిక వర్గం నికి చెందిన బూర నర్సయ్య గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్కల మహేందర్ గౌడ్, పాక రఘు, పందుల భరత్,పందుల వెంకటేష్, సిలువేరు రమేష్,పులిగిల్ల లక్ష్మణ్, సూర్కంటి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాపుగల్లు రామాలయం నిర్మాణానికి 1, 0,1116 భారీ విరాళం



:కోదాడ టౌన్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో నిర్మాణం చేపడుతున్న రామాలయానికి కాపుగల్లు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , టిఆర్ఎస్ జిల్లా నాయకులు దొంతగాని అప్పారావు వారి తల్లిదండ్రులు దొంత గాని రాములమ్మ సత్యనారాయణ జ్ఞాపకార్థం విరాళం అందజేశారు. మండల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండి నా సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని అప్పారావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలబోయిన పాపారావు, జయరాజు, చంద్రయ్య, బాడిషా నరసింహారావు, రమేషు వెంకటేశ్వరరావు ,నరేష్ , రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## బిఆర్ఎస్ ప్రచార సభను విజయవంతం చేయండి

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**

నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి: ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నడిగూడెం మండల కేంద్రంలో నల్లగొండ పార్లమెంటరీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కాంక్షిస్తూ రోడ్ షో ను విజయవంతం చేయాలని ఇట్టి మీటింగుకు మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి , పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి , మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ గారు విచ్చేయుచున్నారు కావున ఇట్టి ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ మండల శ్రేణులకు విజ్ఞప్తి చేశారు



# నిడమనూరులో మూడు రోజులు 45 డిగ్రీలుగా ఉష్ణోగ్రత నమోదు



నిడమనూరు, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): నిడమనూరులో ఎండలు దంచి కొడుతున్నాయి. గురువారం(45.0),శుక్రవారం(45.2), శనివారం(45.3) మూడు రోజులుగా రికార్డు స్థాయిలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఇక్కడ నమోదు అవుతుంది. గత మూడు రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలు ఇక్కడే నమోదువుతున్నాయి. ఈ ఏడాది కూడా ఎండల్లో నిడమనూరు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోంది. ఈ నెల మొదట్లోనే 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ నెలలోనే ఇప్పటికే నాలుగు, ఐదు సార్లు రాష్ట్రంలోనే అత్యధిక డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. గతేడాది కూడా రాష్ట్రంలోనే ఎండలు ఎక్కువ ఉన్న మండలాల్లో నిడమనూరు మొదటి స్థానంలో నిలిచింది. గతేడాది మే నెలలో నిడమనూరులో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 49.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అధిక ఉష్ణోగ్రతలతో నిడమనూరు నిప్పుల కొలిమిలా ఉండటంతో ప్రజలు ఎండలకు తట్టుకోలేకపోతున్నారు. మున్ముందు ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# మిర్యాలగూడ కాంగ్రెస్‌లో చేరికల రగడ

**చైర్మన్ భార్గవ్ వర్గం చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నాయకులు...పట్టణంలో భారీగా వెలసిన ఫ్లెక్సీలు, నిరసన వారి చేరికను తాత్కాలికంగా రద్దు చేసిన అధిష్టానం**

మిర్యాలగూడ, ఏప్రిల్ 27, ( ప్రజా జ్యోతి ): నల్గొండ జిల్లా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీలో చేరికల రగడరాజుకుంది. డిసిసి ప్రెసిడెంట్,ఎమ్మెల్యే, స్థానిక నేతలతో సంప్రదించకుండా బిఆర్ఎస్ కు చెందిన మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మరో 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడాన్ని ఆ పార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరునగరు భార్గవ్, 13 మంది కౌన్సిలర్లు,తన అనుచరులతో కలిసి శనివారం హైదరాబాదులోని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరి కండువాలు కప్పుకున్నారు. కాగా వారి చేరికను మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించాయి. "ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ గోడ దూకే నాయకులారా ఖబడ్దార్" అంటూ మిర్యాలగూడ పట్టణంలో ఎక్కడికక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలకు చెప్పులు దండలు వేసి, పేడ కొట్టి నానా రగడ చేశారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ కు



నాయకులు, కార్యకర్తలు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ),డిసిసి ప్రెసిడెంట్ శంకర్







నాయక్,రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తదితర నేతలు చేరుకొని, బిఆర్ఎస్ నాయకుల చేరికను తీవ్రంగా ఖండించారు. స్థానికంగా తమతో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించడం పట్ల మండిపడ్డారు. ఒక దశలో ఎమ్మెల్యే డిసిసి ప్రెసిడెంట్ ముకుమ్మడి రాజీనామాలు చేయాలంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినదించారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకుపోవటంతో భార్గవ్ ఆయన అనుచర బృందం పార్టీలో చేరికను ఎఐసిసి ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షి తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్ కుమార్ గౌడ్ వెలువరించిన ఉత్తర్వులను మీడియాకు అందజేసారు. జిల్లా మంత్రుల,ఎమ్మెల్యేల,స్థానిక నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే చేరికలపై నిర్ణయం ఉంటుందన్నారు.

# నేడు బిఆర్ఎస్ రోడ్డు షోను విజయవంతం చేయండి

నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలంలో ఆదివారం సాయంత్రం జరిగే బి ఆర్ఎస్ కార్నర్ మీటింగ్ కు నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి హాజరవుతున్నందున ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మల్లయ్య యాదవ్ పిలుపుమేరకు నడిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సమన్వయకర్తగా ఆనంతుల ఆంజనేయులు హాజరై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - సీఐ

నాగారం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి: ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలో ని మాచిరెడ్డిపల్లి గ్రామన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించి కేంద్ర పారా మిలటరీ బలగాల చే గ్రామంలో కవాతు నిర్వహించారు. ఎన్నికల ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ వద్దని గ్రామస్తులకు హెచ్చరించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి కానిస్టేబుల్ ఎల్లయ్య కేంద్ర పారా మిలటరీ ఏఎస్ఐ బిఎల్ వర్మ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని రక్షించుకోవాలంటే బీజేపీని ఓడించాలి

## ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 ఇవ్వాలి ఆట పాటలతో ప్రజా నాట్య మండలి కళాకారులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలి సిపిఎం





భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలంటే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం మండల కార్యదర్శి పగిల్ల లింగారెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అన్నారు. శనివారం రోజున భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ నీ గెలిపించాలని పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి వంకమామిడి దంతురు జిబ్లక్ పల్లి దోతిగూడెం అంతమ్మ గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ధర్మారెడ్డి పల్లిలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పనులు లేక అనేక ఇబ్బందులు గురవుతున్న ప్రజలను చూసి 2005 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన సిపిఎం పార్టీ అని అలాంటి ఉపాధి హామీ పథకాన్ని నేడు కేంద్ర బీజేపీ ప్రతి ఏటా నిధులలో కోత విధిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం నేడు గ్రామాలలో జీవనాధారంగా మారిందని అలాంటి పథకాన్ని ఎత్తివేయడం ద్వారా అనేక ఇబ్బందులు గురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలంటే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. ఉపాధి హామీ పథకం కోసం పోరాడిన సిపిఎం పార్టీ నేడు ఉపాధి కూలీల కోసం అనేక పోరాటాల నిర్వహిస్తూ రోజు కనీస వేతనం 600 రూపాయలు వేతనం చెల్లించాలి అని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ కూలీల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఎం అని అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించుకునే బాధ్యత మన అందరిదని ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి మంచాల మధు మండల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి శాఖ కార్యదర్శి మల్లారెడ్డి పద్మా రెడ్డి నాయకులు లక్ష్మయ్య జగన్ వీరారెడ్డి పాండు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఓజ్జ రామారావు పార్టీ నాయకులు నరేంద్ర ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

## బాలు నాయక్, దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చిన్న ఆడిసర్లపల్లి, చింతకుంట్ల గ్రామవాసులు







కొండమల్లేపల్లి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలోని ఎంపీపీ మన కార్యాలయంలో శనివారం నాడు చిన్న ఆడిసర్లపల్లి, చింతకుంట్ల గ్రామల నుండి సుమారు 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికల సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి దేవరకొండ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వడమే ధ్యేయమని, దేశంలో పార్లమెంట్ మెజార్టీలలో నల్లగొండ పార్లమెంట్ స్థానం మొదటి స్థానంలో ఉంటుందని, కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత భేదం లేకుండా ప్రతి ఒక్కరు కలిసి మెలసి పనిచేయాలని, డోర్ టు డోర్ కార్యక్రమన్ని నిర్వహించాలని కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కొండమల్లేపల్లి మండలం ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కువ మెజార్టీ ఇచ్చే మండలంలో మొదటి స్థానంలో కొండమల్లేపల్లి మండలం ఉంటుందని వారు తెలిపారు నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు వారు స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చిన్నఆడిసర్లపల్లి గ్రామం నుంచి కూర సాలయ్య, పెద ఎల్లయ్య,భూతరాజు లింగయ్య, నాగేష్, గుండాల రాజేష్ ,చింతకుంట్ల గ్రామం నుంచి శవ్య. శ్రీనయ్య,ముచ్చర్ల రాజయ్య, శవ్య చిన వెంకటయ్య , అబ్బానమోని వెంకటయ్య, పంది వెంకటయ్య,శ్రీను, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, జెడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు , వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు ఎంపీటీసీ లు సుమ భాస్కర్,రామవత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్ మాజీ సర్పంచ్లు శ్రీను, లలిత భీం సింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ ,మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, పెద్దిశెట్టి సుధాకర్, నీలం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలలో ఇరువురు మృతి

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం లో శుక్రవారం రాత్రి, శనివారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదాలలో ఇరువురు వ్యక్తులు మృతి చెందారు. శుక్రవారం రాత్రి మండలంలోని గుడిమల్కాపురం గ్రామ సమీపంలో రెండు వేరువేరు హెూండా సైకిల్ మోటార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో




మనోహర్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మునావర్, షఫీ, దేవేందర్ లు గాయపడ్డారు. అదేవిధంగా శనివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో చీకటి మామిడి నుంచి చౌటుప్పల్ వైపు వెళ్తున్న కారు చిమిర్యాల గ్రామ సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో డ్రైవర్ రాము అక్కడికక్కడే చల్లగా మరో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదాలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్ తెలిపారు. గాయపడిన వారిని చౌటుప్పల్ హైదరాబాద్ ఆస్పత్రులకు తరలించినట్లు వివరించారు.





# స్ట్రాంగ్ రూమ్,పోలింగ్ కేంద్రాలు, పరిశీలించిన జనరల్ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు


మిర్యాలగూడ, ఏప్రిల్ 27, ( ప్రజా జ్యోతి ): నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మాడుగుల పల్లి మండలంలోని 40,41 పోలింగ్ కేంద్రాలు, వేములపల్లి మండలంలోని 35,37 పోలింగ్ స్టేషన్లు,



మిర్యాలగూడ మండలంలోని మీనా ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన 116,122 పోలింగ్ కేంద్రాలు, దామరచర్ల మండలంలోని రాళ్లవాగు తండాలోని పోలింగ్ స్టేషన్ 208 లను పరిశీలించారు. వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ను పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమును, డి ఆర్ సి కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఆయా పోలింగ్ స్టేషన్లోని ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు.పోలింగ్ చీటీలను ఇంటింటికి పంపిణీ చేయాలని కోరారు. ఆయన వెంట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జి.శ్రీనివాసరావు, మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు,శ్రీనివాస్ శర్మ,వెంకటేశ్వర్లు, ఆర్ ఐ ఠాగూర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి - రజనీకర్ రెడ్డి

నాగారం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడారు రజనీకర్ రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల్ లు తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. చామల కిరణ్ గెలుపు కై ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి సోమయ్య కొమ్ము యాక స్వామి చిప్పలపల్లి ఉపేందర్ ఆకారం వెంకటేష్ చిప్పలపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.



# బూరుగడ్డ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు... హుండీ లెక్కింపు

హుజూర్ నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు శనివారం ఉదయం సుప్రభాత సేవ, బాల భోగం, తీర్థ ప్రసాద గోష్టి, శ్రీ రుక్మిణి సత్యభామ గోదా సమేత వరాహ శ్రీ వేణుగోపాల స్వామి వారికి, శ్రీ రాజ్యలక్ష్మి నరసింహ స్వామి వారికి, ఆల్వారాదులకు, స్నాపనము, శతఘటభిషేకం, ఆరగింపు జరిగింది. అనంతరం దేవాలయంలో హుండి లెక్కింపు కార్యక్రమం జరిగింది. హుండీ లెక్కింపు పరిశీలకులుగా టి. వెంకట చలపతి ఆధ్వర్యంలో హుండీ ఆదాయం 71,510/. రూపాయలు వచ్చాయన్నారు. తిరిగి సాయంత్రం శృంగార డోలోత్సవం (పవళింపు సేవ) ఉత్సవ సమాప్తి జరిగింది. ఈ కార్యక్రమంలో యజ్ఞచార్యులు ముడుంబై పవన్ కుమారాచార్యులు, ముడుంబై శ్రీనివాసచార్యులు, ముడుంబై లక్ష్మీ నరసింహ చార్యులు, ముడుంబై మదుసూధనా చార్యులు, ముడుంబై సప్తగిరి చార్యులు, ముడుంబై శ్రీ రంగాచార్యులు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, యరగాని నరసింహారావు, యరగాని గురువయ్య, బత్తిని వీరబాబు, ప్రార్థన బోయిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరీగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## బీసీలకు న్యాయం బిజెపితోనే సాధ్యం

**నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**



హుజుర్ నగర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): బీసీలకు న్యాయం భారతీయ జనతా పార్టీ తోనే అవుతుందని నల్గొండ పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ నల్లగొండ పార్లమెంట్ సూర్యాపేట జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు అంబళ్ల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సామాజిక సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హైదరాబాద్ మాజీ మేయర్ సుభాష్ చంద్ర జీ, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొనీ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారిగా బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా బీసీలను మొదటిసారి 27 మంది కేంద్ర క్యాబినెట్ మినిస్టర్స్ చేయడం జరిగినదనీ బీసీల కోసం వైద్య, విద్య రంగంలో 27% రిజర్వేషన్లు, విశ్వవిద్యాలయాలలో వారికి 27% ఉద్యోగ కల్పన, బీసీల కోసం విశ్వకర్మ యోజన పథకాలు, బీసీలలో కనుమరుగవుతున్న చేతివృత్తులను పెంపొందించడానికి విశ్వకర్మ యోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బోలిశెట్టి కృష్ణయ్య, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ప్రభారీ చాడా శ్రీనివాస రెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు రాజు యాదవ్, సీనియర్ నాయకులు నూనె సులోచన, అంజి యాదవ్, అసెంబ్లీ కో-కన్వీనర్ గుండెబోయిన వీరబాబు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల కోసమే ఖర్చు చేయాలి

**భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి : భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్**

గరిడేపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల కోసమే ఖర్చు చేసి,భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం గరిడే పల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరు మేడే కార్యక్రమాన్ని ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేయకుండా ఘనంగా నిర్వహించాలని కోరారు.జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉందని కార్మికులు పనిచేయు సమయంలో తలపాగాలు చుట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని,శీతల పానీయాలు అధికంగా సేవించాలని శరీర ఉష్ణోగ్రతను తగ్గించు కోవాలని అన్నారు.ప్రభుత్వం నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు నూతన సంక్షేమ పథకాలు అందించాలన్నారు.అలాగే వందల కోట్లు ఉన్న వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికులకు ఖర్చు చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ సత్తార్,సంఘం నాయకులు గుంజ రవీందర్,సైదా, హుస్సేన్,పటాన్ కరిముల్లా, శివ, సారయ్య, గురవయ్య,నారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**లోకసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి**

నల్లగొండ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): లోకసభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని లోకసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు. శనివారం ఆయన నల్గొండ పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కేషరాజుపల్లి, తిప్పర్తి, మాడుగుల పల్లి, కుక్కడం, వేములపల్లి తదితర మండలాలు, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలను ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం మిర్యాలగూడలోని లోకసభ ఎన్నికల పంపిణీ రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము తనిఖీ చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికల సందర్భంగా ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ చిట్టిలను పంపిణీ చేయాలని, అదే సమయంలో పోలింగ్ తేదీని సైతం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ హరిబాబు, ఆయా మండలాల తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## మురికి కాలువలో పడి వ్యక్తి మృతి

చిట్యాల ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని మురికి కాలువలో పడి వ్యక్తి మేకల భిక్షం (59) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో వేణుగోపాలస్వామి వెంచర్ నుండి వరి పొలాలకు వెళ్లే దారిలో మురికి కాలువలో ఒక వ్యక్తి మృతదేహం ఉన్నదని మున్సిపాలిటీ సిబ్బంది పోలీసులకు తెలియజేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయడం జరిగింది గత కొద్దిరోజుల క్రితం పట్టణంలో మేకల బిక్షం అనే వ్యక్తి తప్పిపోయాడని సమాచారం ఉండడంతో అతని కుమారుడిని మేకల మధుని సంఘటన స్థలానికి పిలిపించి మృతదేహాన్ని గుర్తించడంతో మేకల బిక్షమని తేలింది ఈనెల 21న మేకల బిక్షం ఇంటి నుండి వెళ్లి ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి కాల్వ ప్రవాహానికి కొట్టుకొని పోయి చనిపోయాడని ఎస్ఐ సైదా బాబా తెలిపారు.



## సుదర్శన క్రియతో మానసిక ప్రశాంతత

**ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు శ్రీనివాసరావు**

చిట్యాల ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): యోగా, సుదర్శన క్రియ, మెడిటేషన్ చేయడం వల్ల ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఏర్పాటుచేసిన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ మనసును తన ఆధీనంలోకి తీసుకురావడమే సుదర్శన క్రియ అన్నారు. వర్తమానంలో పొందే ఆనందం కూడా ఈ క్రియలో భాగమన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ద్వారా హ్యాపీనెస్ ప్రతి ఒక్కరికి అందించాలని దృఢసంకల్పంతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు కార్యక్రమంలో పాలుగొన్న సీనియర్ వాలంటీర్ ఉమా వామప్, యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ సుదర్శన క్రియ కార్యక్రమంలో కొనేటి యాదగిరి, ఏరుకొండ నరసింహ, బొడ్డు శీను, పాకాల దినేష్, పాకల సత్యనారాయణ, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, మర్రి రమేష్ బోయ స్వామి, పల్లపు నోవేందేర్, గంగాపురం వెంకన్న, మేడబోయిన శ్రీను, చెరుకు వెంకన్న, కురుపాటి లింగయ్య, బొంగు శంకరయ్య, బెలిజ దిలీప్, పల్లపు రాకేష్, పల్లపు సాయి, పల్లపు భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంటుకు పంపించండి పేదల గలం పార్లమెంట్లో వినిపిస్తాను

## స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండా

## ఇరిగేషన్ ప్రాజెక్టులపై పార్లమెంట్లో ప్రశ్నిస్తాను

## భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండీ జహంగీర్



చిట్యాల ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): స్థానిక సమస్యలు ప్రధాన ఏజెండగా సిపిఎం పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణ కేంద్రంలో శనివారం నాడు సిపిఎం పార్టీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.....భువనగిరి నియోజకవర్గంలో ప్రధానంగా ఉదయం సముద్రం ప్రాజెక్టు నిర్మాణ పనులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, బస్వాపురం రిజర్వాయర్, ఎస్సారెస్పీ కెనాల్, దేవాదుల ఎత్తిపోతల కాలువల నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గంగానది శుద్ధి చేయడానికి 20వేల కోట్ల నిధులను కేటాయించింది కానీ మూసీ నదిని శుద్ధి చేయడానికి ఏ మాత్రం నిధులు కేటాయించని చిత్తశుద్ధి లేని ప్రభుత్వానికి గద్దె దించాలని అన్నారు విమర్శించారు. కడపలో ఎయిమ్స్ వేల కోట్ల నిధులు కేటాయించగా బీబీనగర్ లోని ఎయిమ్స్ కు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించక తెలంగాణ మీద కేంద్రం వివక్ష చూపుతుందని అన్నారు. గతంలో భువనగిరి నియోజకవర్గం నుండి గెలిచిన పార్లమెంటు సభ్యులు కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న తనను గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో లౌకిక, ప్రజాస్వామ్య విధానాలు దెబ్బతిన్నాయని అన్నారు ఎలక్ట్రోల్ బాండ్స్ పేరుతో బిజెపి 8 వేల కోట్ల రూపాయల అవినీతి చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ వాళ్లకు అమ్మి పేద ప్రజల నెత్తిన బారాన్ని మోపిందని ఈరోజు ఏ ప్రభుత్వం చేయని విధంగా లక్ష 50 వేల కోట్ల అప్పులు చేసిందని. అన్నారు రాజ్యాంగాన్ని పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పామన గుండ్ల ఆచ్చాలు, ఆరూరి శ్రీనివాసులు మల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రంగ సహజ వరులను ప్రైవేటుపరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె యాకుబ్

గరిడేపల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): ప్రభుత్వ రంగ సహజ వరులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకుబ్ అన్నారు.శనివారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఏమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ రంగ సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పరం చేస్తుందన్నారు.నేషనల్ మనిటేషన్ పాలసీ పేరుతో మౌలిక వసతులను ప్రైవేటీకరణ చేస్తుందని,ఉద్యోగుల పిఎఫ్ పెన్షన్ విధానాల నిధులను ప్రైవేట్ న్యాచురల్ ఇన్సూరెన్స్ సంస్థలకు కట్టబెడుతున్నారు. సింగరేణిలో నాలుగు శాతం బొగ్గు గనులను వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో అత్యధిక పాలసీదారులున్న ఎల్ఐసి నీ కూడా కార్పొరేటర్లకు కట్టబెడుతుందన్నారు. ఉద్యోగాల విధానాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కనీస వేతనం నిర్ణయించుకునే విధానానికి స్వస్తి పలుకుతుందన్నారు.పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తూ కాంట్రాక్టర్ లేబర్ విధానాన్ని అన్నిరంగాల్లో మరింత పెంచి సమ దోపిడికి కార్మికులను ఇబ్బంది పెడుతుందన్నారు.కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాస్,దోసపాడు బిక్షం, జుట్టుకొండ వెంకటేశ్వర్లు,తెనాలి సోమయ్య,పటాన్ మహబూబ్ అలీ,సుధాకర్ గూడెపు లక్ష్మయ్య, జీలకర్ర పెంటయ్య,గుండెబోయిన సముద్రం తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాడే జహంగీర్‌ను గెలిపించాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

చిట్యాల ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం పోరాడే సిపిఎం పార్టీని ఆదరించాలని భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ అన్నారు. చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల లో శనివారం నిర్వహించారు. మండలంలోని పిట్టంపల్లి వెలిమినేడు నేరడ గ్రామాల్లో నిర్వహించిన బహిరంగ సభలలో ప్రసంగించారు. నేరడ గ్రామంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం, ఈ ప్రాంతంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని కల్లుగీత కార్మికుల కోసం ఏనాడు పోరాటం చేయని బూర నర్సయ్య గౌడ్ గీత కార్మికుల ఓట్లు అడిగినట్లు లేదన్నారు. మతోన్మాద రాజకీయాలు చేస్తున్న బిజెపిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో డబ్బులు ఉన్నవాళ్లు పార్ట్ టైం గా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఏలాంటి వ్యాపారాలు లేని ఫుల్ టైం గా ప్రజల కోసం పోరాడే పేద వాడిని తనకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఎమ్మెల్యేలు ఎంపీల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రశ్నించే వాడిని లేకుండా చేస్తున్నారని అన్నారు అయోధ్య లోని రామ మందిరం ప్రారంభోత్సవము లో సనాతన సంప్రదాయాలను పాటించని నరేంద్ర మోడీని ఓడించాలని అన్నారు. పార్లమెంట్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం సిపిఎం అభ్యర్థి జహంగీర్ ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణజ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్ట సరోజన, మల్లం మల్లేష్, స్థానిక నాయకులు పామనగుండ్ల ఆచ్చాల, ఆర్రూరి శ్రీనివాస్ ,కందగట్ల గణేష్, కల్లూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

